HYDERABAD METRO RAIL LIMITED
(A Government of Telangana Enterprise)

ప్రచురణార్థం హైదరాబాద్

పత్రికా ప్రకటన తేది. 24.01.2015

అంతర్జాతీయ ప్రమాణాలతో మెట్రో స్టేషన్ల వద్ద పాదచారుల సౌకర్యాలు, ఫుట్ పాత్ మరియు సెంట్రల్ మీడియన్ సుందరీకరణలలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన వయాడక్ట్ క్రింద వున్న ఫుట్ పాత్ ను గత కొద్ది రోజులుగా అభివృద్ధి చేసింది.

మారెడ్ పల్లిలోని మంచినీటి రిజర్వాయర్ నుండి పేరడైజ్ జంక్షన్ల దగ్గర ఉన్న వాటర్ బోర్డు కంట్రోల్ రూం వరకు కిలోమీటర్ పొడవున 2 అడుగుల 9 అంగుళాల వ్యాసార్ధం గల పెద్ద మంచినీటి పైపులైన్ ను మెట్రో రైలు స్థంభాల కొరకు హెచ్. ఎం.ఆర్. కొన్ని నెలల క్రితం తొలగించింది. ఈ పైప్ లైన్ కు మారెడ్ పల్లి కంటోన్మెంట్ ఏరియాలో ఉన్న అంతర్గత రోడ్ల నుండి బైపాస్ వేయడం జరిగింది. హైదరాబాద్ ను విశ్వనగరంగా చేయాలన్న ముఖ్యమంత్రి శ్రీ కే. చంద్రశేఖర రావు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ విధంగా తవ్వబడ్డ ఫుట్ పాత్ ను గత 15 రోజులుగా హెచ్. ఎం.ఆర్. అంతర్జాతీయ ప్రామాణాలతో అభివృద్ధి చేసింది. మొక్కలు నాటబడే ప్లాంటర్లు మరియు బెంచిలు, సుందరమైన మరియు పాదచారులకు అనుకూలమైన ఫుట్ పాత్ నిర్మాణం, రాంపులు, అహ్లాదకరమైన మొక్కలు, మొక్కల చుట్టూ నగరంలో ప్రప్రధమ గ్రేటింగ్ ఏర్పాటు మొదలయిన అనేక సౌకర్యాలను రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటు చేసింది. ఇతర రకాలైన స్ట్రీట్ ఫర్నీచర్, వీధి వర్తకుల (హాకర్స్) సదుపాయాలు, పురజనులు విశ్రాంతి తీసుకోవడానికి, నడవడానికి అనుకూలమైన ఇతర సదుపాయాలను అన్ని మెట్రో స్టేషన్లలోను ఏర్పాటు చేస్తామని హెచ్. ఎం.ఆర్. ఎం. డి. శ్రీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. మొదట నాగోల్, ఉప్పల్ స్టేషన్లలో వచ్చే కొద్ది రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

పౌర సంబధాల అధికారి

హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్